# చదువుకున్న వాడికంటె....


ఆదివారము సెలవు దినం. అయినా గుక్క తిప్పుకోకుండా చేయవలసిన హోంవర్కు వుంది. మొదట ఆల్జీబ్రా లెక్కలు చెయ్యడానికి ఉపక్రమించాను. వీటిని తగలెయ్య. దిక్కుమాలిన లెక్కలు. జీవితంలో యివి యెందుకు పనికొస్తాయో కాని యిప్పుడుమాత్రం తలకాయ తినేస్తున్నాయి. పెన్సిలు నోట్లో పెట్టి టకటకలాడిస్తూ ఒక్కొక్క లెక్కను డొక్కచించి, చెండాడి చేసి పారవేస్తున్నా. పడ

**ధరణికోట సవిహారకుమార్**

వయస్సు 14, సం. ౮

మటి గదిలో తాతయ్య జ్వరంతో మూల్గుతున్నాడు. వంటయింట్లో చెంబులు, బిందెలు ధ్వనిచేస్తున్నాయి. వరండాలో చెల్లాయి, తమ్ముడు కీచులాడుతూ పెద్దగా అరుస్తున్నారు. ఉయ్యాలలో పండుకున్న చిన్నచెల్లాయి కీచురాయి లాగ యేడుస్తూవుంది. ఈ గందరగోళంలో నా చికాకు అయిదు అశ్వశక్తులవరకు పెరిగింది. తల తిరిగిపోతూంది.

"ఇలా ఓసారి వచ్చిపో బాబూ"



రేవుకు

—యం. పాండు (15), సిద్దిపేట.

అని నీరసంగా పిల్చాడు తాతయ్య. నాకు కోపంవచ్చింది. 'వస్తున్నా' అని గట్టిగా కసిరి అప్లైబ్రొకాపీని నేలకు విసిరికొట్టా. నా కెదురుగా వసారాలో పడుకున్న మాకుక్క భయపడి తోకముడుచుకు పారిపోయింది.

గుమ్మంలో టకటక శబ్దమైంది. డాక్టరు రానేవచ్చాడు. మబ్బురంగు సూటు. మెళ్ళో సిల్కుగుడ్డ పేలిక. ముక్కుమీద అద్దాలు; నోట్లో సిగరెట్టు; 'గుడ్ మార్నింగ్ డాక్టర్' అంటూ వారి చేతిలోంచి మందుల తోలుసంచి అందుకున్నా. వేడినీళ్ళు, సబ్బు, తువ్వాలు గదిలో పెట్టేశాను. డాక్టరు సూదిని శుభ్రం చేసుకుంటున్నాడు. తాతయ్య ఆముదం తాగినవాడిలాగ మొహం పెట్టి గడగడ వణికిపోతున్నాడు యేదో భూతాన్ని చూచినట్టు.

"ఏం అలా భయపడిపోతున్నారు!" అన్నాడు డక్టరు సూదిని సవరిస్తూ.

"మళ్లీ నిన్న ఇచ్చిన చోటే యిస్తారాండీ సూది? మొన్నటి నొప్పే యింకా వదల్లేదు" అన్నాడు తాతయ్య.

గట్టిగా అదిమిపట్టాము తాతయ్యని. సూది దిగిందో లేదో "చచ్చానర్రా" అన్నాడు తాతయ్య ఒక్క నిమిషంలో అంతా అయిపోయింది. డాక్టరుగారు సిరంజిని పెట్టెలో పెడ్తూ అటూ ఇటూ వెతుక్కుంటున్నారు.

"కొంప మునిగింది" అన్నాడు డాక్టరు రొమ్ము బాదుకుంటూ.

కేశాలు పొడవుగా పెరిగినచో
రకరకాలుగా అలంకరించుకోడం చాలా సులభంలు

కేశవర్ధని ని





ఉపయోగించి కేశాలు
వృద్ధిచేసుకోండి!

తలలో చుండు ఎందుకచేరాలి? పుండ్లు. దురద ఎందుకు పుట్టాలి? వెంటుకలు అకాలంలో ఎందుకు నెరియాలి?
దాగివున్న కుంతల శోభ ఎందుకు వెల్లడి కాకూడదు?
కేశవర్ధనితో దాగియున్న కేశసౌందర్యం వెల్లడి కానివ్వండి.

కేశశుభ్రతకు, సువాసనకు షాంపూ వాడండి

కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14. పోస్టేజి అదనం. అన్నిచోట్లా లభించును.
కేశవర్ధని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు. NO. 5

ప్రియ సోదరీమణులకు


నేను నర్సునో, డాక్టరునో కాదు. మి ... న్య స్త్రీని. నాకు వివాహమైన తర్వాత నేను భయంకరమైన కుసుమవ్యాధికి ... అయితిని. అకాల బహిష్టువల్ల బాధ, బలహీనత, నడుమునొప్పి, మూర్ఛ, తలనొప్పి ఏర్పడినది. నా భర్త వేలకొలది రూపాయలు ఖర్చుపెట్టి అనేక ఔషధములు యిప్పించిరి కాని ఫలితము కలుగలేదు. ఇలా మూడు సంవత్సరములు గడిచింది. అదృష్టవశాత్తు మా యింటికి వచ్చిన ఒక సన్యాసికి భిక్ష పెట్టునప్పుడు, ఆ మహాత్ముడు నన్ను చూచి "అమ్మాయి. నీకేమి వ్యాధి. ఈ వయస్సులో నీ ముఖము పాలిపోయినదే" అని ప్రశ్నించిరి. వెంటనే నా భర్త నా వ్యాధి పూర్తి వివరములు ఆ మహాత్మునికి తెలిపిరి. మహాత్ముడు ఒక మందును చెప్పిరి. ఆ మందు నా వ్యాధిని పూర్తిగా పోగొట్టింది. ఈశ్వరానుగ్రహంవల్ల నాకు యిప్పుడు చక్కని బిడ్డలు కలరు. ఈ మందును అనేక సోదరీమణులకు యిచ్చి వారి వ్యాధి నయం చేసినాను. ఇంకను అనేకులకు యిస్తున్నాను. "నారీ కల్యాణి" నలభై ఆయుర్వేద ద్రవ్యములచే చేయబడినది. యీ మందును తయారుచేయుటకగు విలువను మాత్రమే అడుగుచున్నాను. దీనివల్ల నేనేమి లాభం పొందటంలేదు. పై వ్యాధిచే పీడింపబడు ఏ స్త్రీయైన నాకు వ్రాయండి. ఒక స్త్రీకి 15 రోజుల మందు తయారుచేయుటకు ఖర్చు రూ. 8/- పోసు ఖర్చు ప్రత్యేకము.

గమనిక: నేను పై వ్యాధికి మాత్రమే మందు పంపగలను.
ఇతర వ్యాధులనుగూర్చి నాకు వ్రాయవద్దని గోరుచున్నాను.

మీ పేరు, అడ్రసు యింగ్లీషులో వ్రాయండి.

*Wanted Stockists in all towns:*

**KAMALAVATI,**
**Above A-1 Resturant, 3rd Floor, Grant Road Bridge,**
**BOMBAY-7**




—అంగర ఉమామహేశ్వరరావు (14), మేడపాడు.

## చదువుకున్నవాడికంటే.

"ఏమి జరిగిం దేమిటి?" అడిగాడు తాతయ్య కంగారుపడుతూ.

"సూది కనబడడం లేదు. మీ శరీరంలోనే వుండిపోయిందా యేమిటి" అంటూ మొహంమీది చెమట తుడ్చుకున్నాడు డాక్టరు.

"ఆ-యింకేం దిక్కు! నేనేం చేసేది! రామచంద్రప్రభో. నన్ను రక్షించు" అంటూ తాతయ్య యిల్లంతా ఒక్కటి చేశాడు.

ఈ వార్త అయిదు నిమిషాల్లో మా వీధిలో యింటింటికి పాకిపోయింది. ఇరుగుపొరుగువారు వచ్చి పరామర్శలు చేస్తున్నారు. వచ్చిన వాళ్లతోనల్లా తాతయ్య చెప్పుకుంటున్నాడు సూది తన ఒంటిలోనే వుండిపోయిందని. డాక్టరుగారు త. పట్టుకుకూర్చొని కంటిఅద్దాలలోంచి వచ్చి పొయ్యే వాళ్లను చూస్తున్నాడు. ఇంతలో నాన్నారు వచ్చారు. సంగతంతా విని డాక్టరు కేసి ఉరిమి చూశారు.

"ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తే యెలాగండీ? ముసలాయనను నిష్కారణంగా చంపేస్తారా యేమిటి" అన్నాడు నాన్నారు.

"క్షమించాలి. పొరపాటు" ఒప్పుకున్నాడు డాక్టరు.

"అయితే యిప్పుడేం చెయ్యమంటారు?" నాన్నారు అడిగారు.

"పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్ళి ఆప[illegible]న్ చేయించి సూదిని తీయించాలి" అన్నాడు డాక్టరు.

పదినిమిషాల్లో టాక్సీ రానూ వచ్చింది. తాతగారిని ఆసుపత్రికి తీసుకెళ్లడమూ జరిగింది.

డాక్టరుగారు తోలునంచి నా చేతి కిచ్చారు. అది పట్టుకొని ఆయన ఇంటివరకు నడిచా. ఇల్లు

### నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైనా తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లప్రఖ్యాతి చెందిన గ్యారంటి మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్షిణ)

# చదువుకున్న వాడికంటె

చేరగానే ఓ కుర్చీలో వాలాడు డాక్టరు. నాకు యింకో కుర్చీ చూపించాడు.

డాక్టరుగారి భార్య వంటింట్లో యేదో సర్దుతూవుంది.

"ఎవరి మొహాం చూచానో యివాళ లేవగానే? మహాదుర్దినం. ఓ ప్రమాదం జరిగింది. పద్మా!" అని పిలిచాడు భార్యను డాక్టరు.

ఆవిడ కంగారుపడుతూ బయటికి వచ్చి చెప్పిన సంగతంతా విని విచారంగా అలాగే నిలబడిపోయింది. "అయినా సూది పూర్తిగా ఒంట్లోకి పోయిందంటారా" అన్నది ఆవిడ.

"నిస్సందేహాంగా" అన్నాడు డాక్టరు.

"నాకు భయంగావుంది, ఆసుపత్రివాళ్లు యేమైనా రిపోర్టుచేస్తారో యేమొ?"

"సూది విరిగితే కొంతభాగం ఒంటిలో వుండిపోతుంది. కాని పూర్తిగా యెలాగు దిగిపోతుందండీ మాంసంలోకి? సూదికి ఓవైపు దిమ్మెకూడా వుంటుందికదా" అన్నది ఆవిడ.

"అవును సుమా. పూర్తిగా దిగిపోవడానికి వీలుండదు." అన్నాడు డాక్టరు అనుమానిస్తూ.

"అయినా సరిగ్గా నన్ను చూడనివ్వండి" అంటూ సిరంజిపెట్టెను బల్లమీద బోర్లించింది. సిరంజితో పాటు సూదికూడా బయటపడింది.

"ఇదోనండి. సూది యిందులోనే వుంది. సరిగ్గా చూడకుండా నేయేంగోల తెచ్చిపెట్టారండి." అంటూ దబాయించేసింది డాక్టరును ఆవిడ.

డాక్టరు ఒక్కసారే నోరు విప్పాడు. రెండుమూడు నిమిషాల దాకా సంతోషంలో ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు.

"తెలివంటే నీది పద్మా. నిజంగా యెన్నిసార్లు ఈ సిరంజిపెట్టెలో చూశాననుకున్నావు. అది కనబడితేనా దీని తస్సాదియ్యా" అంటూ లేచి చిటికలు వేయసాగాడు.

"చదువుకున్నవాడికంటె 'చాకలాడు నయం' అన్నట్టుగా వుందండీ మీా వ్యవహారం" అని ఆవిడ దెప్పిపొడిచింది డాక్టరును. డాక్టరు వెకవెక నవ్వాడు. ఆవిడ తన నోరును చేతితో మూసుకొని కిలకిలా నవ్వింది. ఆ యిద్దరి నవ్వుల ధ్వనిలో నేనూ నా నవ్వు కలిపాను.

"పద బాబూ ఆసుపత్రికి" అని నా చెయ్యి పట్టుకొని ఆసుపత్రివైపు లాగాడు డాక్టరు.

ఆసుపత్రిలో తాతయ్యను ఓ కొయ్యబల్లమీద పడుకోపెట్టి ముగ్గురు డాక్టర్లు పరీక్షిస్తున్నారు. 'ఇక్కడ నొప్పిగావుందా అక్కడ నొప్పిగావుందా' అంటూ తాతయ్యను ప్రశ్నిస్తున్నారు. మేం ఉభయులం ఆ గదిలోకి వెళ్లాం. "సూది దొరికింది సార్. సిరంజిపెట్టెలోనే వుంది" అన్నాడు మా డాక్టరు.

"ఎంతపనిచేశావయ్యా-వృథాగా వాళ్లని బాధపెట్టావు"అని ముగ్గురి డాక్టర్లలో ఒకాయన అన్నాడు. మిగతా యిద్దరు డాక్టర్లు కోపంగా చూచారు మా డాక్టర్ని. కొంపదీసి ఆయనమీాదపడి కొరుకుతారా యేం అనిపించింది.

'బ్రతుకు జీవుడా' అన్నట్టు తాతయ్య లేచి కూచున్నాడు. టాక్సీలో అందరం ఇల్లు చేరుకున్నాం.

మళ్ళీ ఆ డాక్టరును పిలవడానికి మా తాతయ్య సుతరామూ ఒప్పుకోవడంలేదు. ఆరోగ్యం చేకూరినా ఆయనకు సూదిగురించి యింకా అనుమానంగానే వున్నది. అప్పుడప్పుడు చేతితో ఇంజక్షను చేసిన చోట చూసుకుంటాడు. నేనూ, చెల్లాయి నవ్వగానే చెయ్యి తీసి 'వెంకివెధవలు' అంటూ మా నెత్తిపై మొట్టుతాడు. ★

**అబలసుధ**

స్త్రీ కుసుమ వ్యాధులు. అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.
సీసా రు. 3/- వి. పి. రు. 1/-
ఇండియన్ మెడికల్ హాల్
టాకీసు రోడ్డు విజయవాడ-2.

**నారసింహ లేహ్యము**




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి. నెల్లూరు జిల్లా.

**కుష్ఠు ★ బొల్లి**

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము; సలహాకు జి. ఏ. రెడ్డి & కో. (రిజిష్టర్డు)
"భాస్కరాశ్రమము."
గోపాలపురం. తూర్పుగోదావరి.